78

కృష్ణ సమర్పించు

శ్రీ విజయ కృష్ణా మూవీస్

రౌడీ రంగమ్మ

స్క్రీన్‌ప్లే - దర్శకత్వం:

విజయనిర్మల

నిర్వహణ: యస్. రమానంద్

నిర్మాత: యస్. రఘునాథ్

సంగీతం: రమేష్ నాయుడు



శ్రీ విజయకృష్ణా మూవీస్

'రౌడీ రంగమ్మ'

కథాసంగ్రహము

పోలీస్ ఆఫీసరైన రంగమ్మ తండ్రి స్మగ్లర్లను పట్టుకునే ప్రయత్నంలో ప్రాణాలు పోగొట్టుకుంటాడు. స్మగ్లర్లు తగలబెట్టిన ఇంటిలో, తండ్రితోపాటు తల్లి దగ్ధమైపోగా, తల్లి దండ్రులను రక్షించాలనే ప్రయత్నంలో తన అక్క లక్ష్మి కళ్ళు పోగొట్టుకుంటుంది.

భవనంలో మురిపెంగా పెరిగిన రంగమ్మ, పరిస్థితుల ప్రాబల్యంవల్ల, చిన్నజీవితంలో సర్వం పోగొట్టుకుని, దుర్మార్గుడి మోసానికి వంచిత అయిన అక్కతో మురికివాడలో నివసిస్తూ ఆ వేషభాషలలో పెరిగి పెద్దదై, తను నివసించే వాతావరణంలో ధైర్యంగా రౌడీలను ఎదుర్కొంటూ రౌడీ రంగమ్మగా మారింది,

ఏ వ్యక్తి తన కుటుంబ సర్వనాశనానికి కారకుడో వాడివల్లే తన అక్క లక్ష్మి మోసపోయిందని తెలుసుకున్న రంగమ్మ ఏనాటికైనా తన అక్కకి కళ్ళు తెప్పించి, ఆమెను మోసంచేసిన వాడిమీద పగ తీర్చుకుంటానని శపథం చేస్తుంది.

ఒకనాడు, అనుకోని పరిస్థితులలో చంద్రం అతని బాబాయి భూషణం రంగమ్మకు తారసపడతారు. జీవితంలో ఒక ఆడదానివల్ల మోసపోయిన చంద్రం, జీవితాంతం బ్రహ్మచారిగా ఉండాలని నిశ్చయించుకుంటాడు. కానీ, అతని చెల్లెలు లలిత చంద్రం పెళ్ళి కానిదే తను పెళ్ళిచేసుకోనని ప్రమాణం చెయ్యడంతో

లలిత పెళ్ళి చేయడానికి, భూషణం సలహా ప్రకారం, రంగమ్మతో తాత్కాలిక వివాహానికి చంద్రం సిద్ధ పడతాడు.

తన అక్క కళ్ళు తెప్పించడంకోసం డబ్బు కావలసి వున్న రంగమ్మ భూషణం చంద్రంల తాత్కాలిక వివాహపు ఏర్పాటుకు ఒప్పుకుని చంద్రాన్ని పదిమందిముందు పెళ్ళిచేసుకుని లలితకు వదినెగా చంద్రానికి భార్యగా చంద్రం ఇంట్లోకి అడుగుపెడుతుంది.

అక్క కళ్ళకోసం ఏ స్త్రీ కూడా చేయని సాహసానికి పూనుకున్న రంగమ్మ అక్క కళ్ళు తెప్పించగలిగిందా?

తన కుటుంబాన్ని సర్వనాశనం చేసిన దుర్మార్గుల్ని పట్టుకోగలిగిందా?

ఆమె జీవిత పర్యవసానం ఏమిటి???

వీటికి సమాధానాలు వెండితెరపై చూడండి ... ...

పాటలు

పాట నెం. 1

రచన : పాడినవారు :

శ్రీ దాసం గోపాలక్రిష్ణ పి. సుశీల

పల్లవి : సెక్క బలిసెక్క - డోలీ బండోలు,
మక్కెలిరిసేత్త - డొక్క సీల్చేత్త,
ఈపు ఇమానం మోత మోగించేత్త
॥సెక్క బలి॥

1. చరణం: ఎన్నిగుండెలు మీకు మొండి ముండల్లార
నా మీదకే మీరు కత్తి కట్టొత్తార
పిడుగు గుద్దులతోటి పిచ్చి కుదురుత్తాను
మడమతాపులతోటి మట్టి కరిపిత్తాను
॥సెక్క బలి॥

2. చరణం: సెత్త తిరుగుడు తిరిగె ఎదవ తొత్తుల్లార
సిగ్గు - ఎగ్గూలేని దిట్టి పిడతల్లార
పొగరు వదలకపోతే పొయిలోన కుక్కేత్త
మా మాయం వండేత్త - మంగళం పాడేత్త
॥సెక్క బలి॥

పాట నెం. 2

రచన : పాడినవారు :

'జాలాది' ఎల్. ఆర్. ఈశ్వరి

పల్లవి : నా ... కైపెక్కిన కన్నుల్లో -
ఎన్నెన్నో కోరికలూ
నా ... పైటుదాటు పరువంలో -
చిలిపి చిలిపి కదలికలు
నీ కోసం - నా కోసం
యూ ... లవ్ మీ - ఐ ... లవ్ యూ
॥నా కైపెక్కిన॥

1. చరణం : పొగరెగిరే సొగసుందీ -
ఉసిగొలిపే వయసుందీ
నా గుండెల సుడిగుండంలో -
నా కౌగిలి సులిమెలికల్లో
అందాలకు బందాలేసీ -
ఆడుకో పాడుకో
యూ ... లవ్ మీ - ఐ ... లవ్ యూ
॥నా కైపెక్కి న॥

2 చరణం : నా చూపులు చురకలు వేస్తే
నీ ఆశలు ఉరకలు తీస్తే
నా వలపుల తలుపులు తీసి
నా ఒంపుల సొంపులు చూసీ
ఒళ్ళంతా మెలితిరిగేసి,
ఆడుకో - పాడుకో

యూ ... లవ్ మీ - ఐ లవ్ యూ
॥నా కైపెక్కి న॥

పాట నెం. 3

రచన : పాడినవారు :

శ్రీ దాసం గోపాలక్రిష్ణ ఎస్. పి. బాలసుబ్రమణ్యం
పి. సుశీల

ఆమె : సెట్టు కొట్టగలవా -
ఓ నరహరి - గుడిసె కట్టగలవా
ఆ గుడిసెలోపల గుట్టుగ నీవు -
మకాం వుండగలవా

అతడు : సెట్టుకొట్టనేల -
ఓ సెంచీత - గుడిసె కట్టనేల

కొండను తాకె మేడలు వున్నాయ్ -
బెంగపడకె బామ॥

ఆమె : గడ్డి కోయగలవా -
ఓ నరహరి - ఎడ్లు మేపగలవా
ఎడ్లను బండికి కట్టి తోలుతూ -
దౌడు తీయగలవా॥

అతడు : గడ్డి కోయనేల - ఓ సెంచీత -
ఎడ్లు మేపనేల
దూసుకుపోయే కారులు వున్నాయ్ -
దిగులుపడకె బామ॥

ఆమె : కావిడేయగలవా - ఓ నరహరి -
నీళ్ళు మోయగలవా
నీళ్ళను తెచ్చి వంగ మొక్కలకు -
వంగి పోయగలవా॥

అతడు : కావిడేయనేల - ఓ సెంచీత -
నీళ్ళు మోయనేల
నీళ్ళను తోడె యింజనులున్నాయ్ -
కలతపడకె బామ॥

ఆమె : జబ్బ సరసగలవా - ఓ నరహరి -
దెబ్బలాడగలవా
సోడాబుడ్డితో రౌడీమూకను -
సిత్తు సేయగలవా॥

అతడు : జబ్బ సరసనేల - ఓ సెంచీత -
దెబ్బలాడనేల
పేచీలొస్తే పోలీసులుంటరు -
మడతలడకె బామ॥

పాటు నెం. 4

రచన : 'జాలాది'

పాడినవారు : పి. సుశీల

పల్లవి : ఆదికాలం దేవుళ్ళయ్యో సందామావల్లో
అందాల రాముళ్ళయ్యో సందామావల్లో
ఆళ్ళకంటే గొప్పోళ్ళూ -
ఈ కాలం కుర్రోళ్ళూ
మా పాలి యములోళ్ళూ -
ఈ కలికాలం అల్లుళ్ళూ ॥ఆదికాలం॥

1.చరణం: వంటా - వార్పుకె ఇంట్లో పెళ్ళాం -
సీకటి వాకిల్లో
కంటికి రంభా కిరాయి పెళ్ళాం -
రేతిరి ఎన్నెల్లో
తన్నేవాళ్ళే సత్తెబామలు -
ఇంట్లో వాళ్ళే రుక్మిణమ్మలూ
అదేవిటంటే - అంతేనంటా -
క్రిష్ణలీలలూ ఇంతేనంటా
॥ఆదికాలం॥

2.చరణం: ఆడది ఒంటిగ అగపడితే సరి -
అల్లో నేరెళ్ళో
సొరగం నిచ్చెన ఎక్కిత్తారే -
గుళ్ళో పెళ్ళిళ్ళో
పూటకొక్కటీ - పేటకొక్కటీ
గంటల పెళ్ళాం - ఇంటికి గొళ్ళెం
పదారు ఏలా కృష్ణుడికి -
ముప్పై ఏలీ రాముడికి ॥ఆదికాలం॥

సాంకేతిక నిపుణులు :

మేకప్ ; సి. మాధవరావు
సౌండ్ ఇంజనీర్ : ఎ. ఆర్. స్వామినాధన్ (విజయాగార్డెన్స్)
పబ్లిసిటి ఇన్ చార్జి : మోహన్‌కుమార్
పబ్లిసిటి డిజైనర్ : ఈశ్వర్
స్టంట్స్ : రాఘవులు అండ్ పార్టి
ఆర్ట్ : టి. హేమచందర్
డాన్స్ : శ్రీనివాస్
ప్లేబాక్ : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల.
యల్. ఆర్. ఈశ్వరి
కథ : తూయవన్
డైలాగ్స్ : టి. పి. మహారధి
ఎడిటింగ్ : ఎ. హరినాధ్
ఫొటోగ్రఫి : పుష్పాల గోపీకృష్ణ
సంగీతం : రమేష్‌నాయుడు

నటీనటులు.

రంగనాధ్, చంద్రమోహన్, నాగభూషణం, గిరిబాబు, మోదుకూరి సత్యం, రామ్మోహన్, చిట్టిబాబు, విజయనిర్మల, జయంతి, పద్మప్రియ, పుష్పకుమారి, రాధాకుమారి, హలం, బేబి వరలక్ష్మి, బేబి స్వప్న.

అతిధి నటులు :

సావిత్రి, అల్లురామలింగయ్య.

పంపిణీదారులు :

ఆంధ్ర : తారకరామ ఫిలింస
గుంటూరుజిల్లా : సిద్ధార్థ ఫిలింస
ప॥గోదావరిజిల్లా : శ్రీలక్ష్మి ఫిలింస్, ఏలూరు
వైజాగ్ : శ్రీ తారకరామ ఫిలింప
సీడెడ్ : నవభారత్ ఫిలింస్